## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 215 శుక్రవారం, మార్చి 7, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# బీసీలకు 42% కోటా

- ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం
- ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కూడా గ్రీన్‌సిగ్నల్
- కోర్ అర్బన్ ఏరియాగా ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం
- అక్కడి నుంచి ట్రిపుల్ ఆర్‌కి 2 కి.మీ. వరకు ఫ్యూచర్ సిటీ ఏరియా
- మిగిలిన ప్రాంతం అంతా గ్రామీణ తెలంగాణ
- 10,954 రెవెన్యూ గ్రామాలకు మళ్లీ గ్రామ పరిపాలన అధికారులు
- కేబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



హైదరాబాద్: ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. స్థానిక సంస్థల్లో, విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే మరో ముసాయిదా బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా సమావేశమైన రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశానంతరం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు విలేకరులకు వెల్లడించారు.

### చిక్కులు తలెత్తకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లు

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేపట్టడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ గత నెల 3న సమర్పించిన తొలి విడత సిఫారసులపై వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయని పొంగులేటి


(మిగతా 2వ పేజీలో)




# ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు

- ఏపీకి కేంద్రమంత్రి సహకరిస్తున్నారన్న చంద్రబాబు
- మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి
- సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి

కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి... కేంద్రమంత్రితో చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి, పట్టణాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టులు కీలకమైనవని అన్నారు. ఈ ప్రాజెక్టులను వెంటనే ఆమోదించి, ఆర్థిక సాయం అందించండి. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పట్టణీకరణ సవాళ్లను పరిష్కరించడంలో ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక నోట్‌ను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు ఆమోదించారు. విశాఖపట్నం, విజయవాడ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.కీలక పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తికానుందున, అప్పట్లోగా మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో


(మిగతా 2వ పేజీలో)


# భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్



- అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్
- భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి

# త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు



- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయన్న మంత్రి
- ఆ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందన్న శ్రీధర్ బాబు
- బీజేపీ, బీఆర్ఎస్ కలయిక వారి పతనానికి తొలి అడుగు అన్న మంత్రి



## తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ.. భూసేకరణపై స్టే



## 'సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ మా నినాదం'

# ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది..

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం


(మిగతా 2వ పేజీలో)

# బీసీలకు 42% కోటా



తెలిపారు. ఈ విజ్ఞప్తులను పరిష్కరించిన అనంతరం తాజాగా కమిషన్ సమర్పించిన నివేదికను బిల్లు రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా బిల్లును రూపొందించామన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు కొత్త బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. 37 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2017లో సభలో ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్టు పొన్నం ప్రభాకర్ వివరించారు.

### ఇక 3 సెక్టార్లుగా రాష్ట్రం!

'రాష్ట్రాన్ని మూడు సెక్టార్లుగా విభజించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపలి ప్రాంతాన్ని కోర్ అర్బన్ ఏరియాగా, అక్కడి నుంచి ట్రిపుల్ ఆర్ రోడ్డుకు ఆవల 2 కి.మీల బఫర్ జోన్ వరకు ఫ్యూచర్ సిటీగా, మిగిలిన ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా విభజించాలని నిర్ణయించాం. రూరల్ తెలంగాణ పరిధిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు రావు. 7 మండలాల్లోని 56 గ్రామాలతో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ ఏరియా (ఎఫ్‌సీడీఏ)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. నాగార్జునసాగర్, శ్రీశైలం హైవేల మధ్య ఉన్న 30 కి.మీల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నాం. హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకి బదిలీ చేశాం. ఫ్యూచర్ సిటీ కోసం 90 పోస్టులను ఆమోదించాం.

### హెచ్ఎండీఏ పరిధి విస్తరణ

హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డుకు 2 కి.మీల బఫర్ జోన్ వరకు పొడిగించాం. 11 జిల్లాల్లోని 104 మండలాలు, 1,355 గ్రామాలకు హెచ్ఎండీఏ పరిధి విస్తరించింది. కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తాయి..' అని పొంగులేటి తెలిపారు.

### సెర్ప్, మెప్మా విలీనం

'కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద రూపొందించిన పాలసీ-2025ని కేబినెట్ ఆమోదించింది. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివృద్ధికి అందించిన సహకారాన్ని మళ్లీ కొత్త పాలసీతో పునరుద్ధరిస్తాం. మహిళా స్వయం సహాయక సంఘాలు ఒకే గొడుగు కింద ఉండాలనే ఉద్దేశంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లను ఒకే సంస్థగా విలీనం చేయాలని నిర్ణయించాం. ఇందిరా మహిళా శక్తి సంఘాల మహిళల రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 65 ఏళ్లకు పొడిగించడంతో పాటు సభ్యులుగా చేరేందుకు కనీస వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు కుదించాం..' అని మంత్రి చెప్పారు.

### 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

'తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ 1987ను సవరించాలని నిర్ణయించాం. తెలంగాణ పర్యాటక పాలసీ%-%2025ని మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక కేంద్రాల అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నాం. పర్యాటక విధానంతో వచ్చే 5 ఏళ్లలో రూ.15వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా నిర్ణయాలు తీసుకున్నాం..' అని పొంగులేటి తెలిపారు.

### మేలో హైదరాబాద్‌లో మిస్‌వరల్డ్ పోటీలు..

'మేలో జరగనున్న మిస్ వరల్డ్%-% 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. 140 దేశాల నుంచి హాజరుకానున్న అతిథులకు ఎక్కడా లోటు జరకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం..' అని చెప్పారు.

### ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 5.15 ఎకరాలు

రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారుల(జీపీఓ)ను నియమించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు వీఆర్ఓ, వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేసింది. తాజాగా మళ్లీ వారిలో యోగ్యులను జీపీఓలుగా తీసుకోవాలని నిర్ణయించినట్టు పొంగులేటి వెల్లడించారు. శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ సమీపంలో కేంద్రం ఆధ్వర్యంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 5.15 ఎకరాల కేటాయింపునకు మంత్రివర్గం అనుమతినిచ్చింది. పారా ఒలంపిక్స్‌లో కాంస్య పతకం గెలిచిన దీప్తి జీవాంజీకి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 361 పోస్టులను మంత్రివర్గం మంజూరుచేసింది. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ పరిధిలో 330 రెగ్యులర్, 165 అవుట్ సోర్సింగ్ పోస్టులు కలిపి మొత్తం 495 పోస్టులను ఆమోదించింది.

### దక్షిణాదికి అన్యాయంపై త్వరలో అఖిలపక్ష భేటీ

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసి ఉత్తరాది రాష్ట్రాలకు ప్రయోజనం కల్పించడానికి కేంద్రం దురుద్దేశంతో వ్యవహరిస్తోందనే అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్టు పొంగులేటి తెలిపారు. కేంద్రంతో కొట్లాడి ఉత్తరాది రాష్ట్రాలకు సమానంగా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లను తెచ్చుకోవడానికి త్వరలో హైదరాబాద్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి ఆధ్వర్యంలో త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా పోరాడాలని నిర్ణయించామన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్‌లు లోపాయికారీ ఒప్పందం: మంత్రులతో సీఎం రేవంత్

ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై రాష్ట్ర మంత్రులు సమీక్ష జరిపారు. గురువారం కేబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మంత్రులతో సమావేశమయ్యారు. ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలు తదితర అంశాలపై చర్చ జరిగినట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ, బీఆర్ఎస్‌లు లోపాయికారీ ఒప్పందంతో వెళ్లినందునే కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిపాలయ్యాడనే అభిప్రాయం వ్యక్తమైనట్టు సమాచారం. దీనితో పాటు ఎన్నికలు ఎదుర్కొన్న తీరులో ఎక్కడైనా లోపాలుంటే భవిష్యత్తులో సవరించుకోవాల్సి ఉంటుందని కొందరు సూచించినట్లు తెలిసింది. మరోవైపు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా మంత్రులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

### 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 12 నుంచి 27 వరకు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 12న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. మరుసటి రోజు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ 2025%-%26ను సభలో ప్రవేశపెట్టనుంది.



## 'పాలమూరు' అంచనాల పెంపు

### రూ.416 కోట్ల నుంచి రూ.780 కోట్లకు పెరిగిన ప్యాకేజీ-3 అంచనాలు ఆమోదించిన మంత్రివర్గం

హైదరాబాద్: పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ%-%3 కింద నార్లాపూర్ రిజర్వాయర్, ఏదుల రిజర్వాయర్ మధ్య 8.32 కి.మీ.ల ఓపెన్ కాల్వ నిర్మాణం పనుల అంచనాల పెంపు ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. అంచనాలను రూ.416.1 కోట్ల నుంచి రూ.780.63 కోట్లకు సవరించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్ఎస్ ఘన్‌పూర్ రిజర్వాయర్ ప్రధాన కాల్వను 12.65%-% 31.2 కి.మీ.ల మధ్య రూ.148.76 కోట్ల అంచనాలతో లైనింగ్ చేసేందుకు గతంలో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదించింది. రూ.153 కోట్లతో రొల్లవాగు చెరువు సామర్థ్యం పెంపు పనులకు కూడా ఓకే చెప్పింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.41 టీఎంసీలకు తగ్గిస్తూ, ఆ మేరకు రూ.574.56 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతిచ్చింది. గతంలో ఈ పనులను రూ.860.25 కోట్లతో చేపట్టేందుకు పరిపాలనపర అనుమతులివ్వగా, రిజర్వాయర్ సామర్థ్యం పెంపును వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుంది. తొలుత ఈ రిజర్వాయర్‌ను 9.8 టీఎంసీల సామర్థ్యంతో ప్రతిపాదించగా, ఆ తర్వాత 4.8 టీఎంసీలకు, తాజాగా 1.41 టీఎంసీలకు తగ్గించారు.

### సీతారామపై మంత్రుల మధ్య సంవాదం !

సీతారామ ఎత్తిపోతల పథకం%-%సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు అంచనాలు సవరించే అంశంపై ఇద్దరు మంత్రుల మధ్య సంవాదం జరిగినట్టు తెలిసింది. ప్రాజెక్టు అంచనాలను రూ.13,057 కోట్ల నుంచి రూ.19,324 కోట్లకు పెంచాలనే ప్రతిపాదనలపై వాడీవేడి చర్చ జరిగింది. దీంతో ఈ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించకుండా, రాష్ట్ర ఆర్థిక శాఖ పరిశీలనకు పంపాలని నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో దీనిని రాజీవ్‌సాగర్/ఇందిరాసాగర్ ప్రాజెక్టుగా ప్రతిపాదించగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుగా రీ ఇంజనీరింగ్ చేసిందంటూ ఓ మంత్రి తప్పుబట్టినట్టు తెలిసింది. 67.5 టీఎంసీల గోదావరి జలాలను తరలించి ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 4.15 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 3.89 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిన నేపథ్యంలో మళ్లీ పాత పథకాల ప్రస్తావన అనవసరమని మరో మంత్రి బదులిచ్చినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘంలోని టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ నుంచి అనుమతుల కోసం చేస్తున్న ప్రయత్నాలు చివరి దశలో ఉన్నాయని, మళ్లీ పాత ప్రాజెక్టులను తెరపైకి తెచ్చి సమస్యను జటిలం చేయవద్దంటూ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రూ.7,926.14 కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి 2016 ఫిబ్రవరి 18న గత ప్రభుత్వం పరిపాలనపర అనుమతులు జారీ చేయగా, 2018లో అంచనాలను రూ.13,057 కోట్లకు పెంచింది.

## ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది..

జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరపున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ.. భూసేకరణపై స్టే

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో భారీ షాక్ తగిలింది. హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ.. తక్షణమే భూసేకరణ ఆపేయాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా దుండిగల్ మండలం హకీంపేట పరిధిలో 8 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుండా.. బలవంతంగా భూసేకరణ చేపడుతున్నారంటూ బాధితులు న్యాయ పోరాటానికి దిగారు. హకీంపేటకు చెందిన శివకుమార్ బాధితుల తరఫున పిటిషన్ వేయగా.. అడ్వొకేట్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. భూసేకరణపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కౌంటర్? దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది ధర్మాసనం.

### ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్రమంత్రికి

## ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు

అనుసంధానించడం చాలా ముఖ్యమని తెలిపారు. మొదటి దశలో ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడం లక్ష్యమని పేర్కొన్నారు. విమానాశ్రయం వరకు విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. రాజధాని అమరావతికి గేట్ వేగా విజయవాడ మెట్రో వ్యవస్థ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. విజయవాడ పరిసరాల్లో ఆర్థికవృద్ధికి తోడ్పడటానికి ఇది చాలా అవసరమన్నారు. నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టును ప్రాధాన్యమైనదిగా పరిగణించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులను ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటోంది, మెట్రో ప్రాజెక్టులను స్వతహాగా నిర్మించే పరిస్థితుల్లో లేదని అన్నారు.రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన ఈ రెండు మెట్రో రైలు ప్రాజెక్టులకు 100 శాతం కేంద్ర సహాయాన్ని అందించాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. సకాలంలో ప్రాజెక్టును గ్రౌండ్ చేసేందుకు ఫేజ్- 1 అనుమతులు, భూసేకరణకు కేంద్రం మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులు వల్ల వాయు కాలుష్యం తగ్గడమేగాక, ట్రాఫిక్ సమస్య పరిష్కారమై దీర్ఘకాలిక ఆర్థికవృద్ధికి దోహదపడుతుందని కేంద్రమంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

### 'ఎక్స్' వేదికగా ట్వీట్

ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నందుకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రి ఖట్టర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన సామాజిక మాధ్యమంలో ఈ విషయాన్ని తెలియజేశారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని ఆయన వెల్లడించారు. విశాఖ పర్యటన ముగిసిన తర్వాత చంద్రబాబునాయుడు నేరుగా ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రితో అరగంటపాటు సమావేశమయ్యారు. చంద్రబాబునాయుడు ఈ రోజు రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు.

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్

### అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్

భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదిస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

## త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్టు ఇస్తాం

### ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు

త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్టు ఇస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తాము బీజేపీకి ఎన్నో రిటర్న్ గిఫ్టులు ఇచ్చామని, త్వరలో మరొకటి ఇస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఫెవికాల్ బంధం ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది మరోసారి వెల్లడైందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేది వారి పతనానికి తొలి అడుగు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ బాగా శ్రమించిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో రంజాన్ గిఫ్టు ఇచ్చిందని భావిస్తే, త్వరలో తామూ ఇస్తామని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయనకు వ్యక్తిగతంగా వచ్చినవే అన్నారు.

### రెండు పార్టీలు కలిసి ఓడించాయి: పొన్నం ప్రభాకర్

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అభ్యర్థిని పెట్టకుండా బీఆర్ఎస్... బీజేపీతో కుమ్మక్కైందని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు ఎవరికి ఓటేశారో చెప్పాలని నిలదీశారు. ఈ ఓటమిని తాము సమీక్షించుకుంటామని అన్నారు.

## 'సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ మా నినాదం'

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల విజయం.. తెలంగాణ సమాజానికి అంకితమన్న కిషన్ రెడ్డి.. ఈ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 'పదేళ్లు అధికారంలో ఉంటామంటున్న కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో కర్రకాల్చి వాత పెట్టారు. మా సంస్థాగత ఎన్నికలు కూడా పూర్తి కావొచ్చాయి. రానున్న రెండు నెలల్లో అన్ని కమిటీలు పూర్తి చేసుకుంటాం. రాష్ట్రంలో పూర్తి బలోపేతం దిశగా పని చేస్తాం. అసెంబ్లీలో ఈ ప్రభుత్వాన్ని ప్రజల తరపున అడుగడుగునా ప్రశ్నిస్తాం. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు శాసన సభ, శాసన మండలిలో వినిపిస్తాం. త్రిశూలం మాదిరి మండలిలో ముగ్గురు సభ్యులు బీజేపీకి ఉన్నారు . కార్యకర్తల మీద కేసులు, కుట్రలు చేసినా బీజేపీ గెలిచింది. ఈ విజయంతో మేమేమి అతి ఉత్సాహం చూపించడం లేదు, మా బాధ్యత మరింత పెరిగింది. ఈ ప్రభుత్వం మీద మరింత పోరాడాలని, ప్రశ్నించాలని బాధ్యత పెట్టారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. రాష్ట్రంలో వ డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది బీజేపీ బలపడి తెలంగాణను రక్షించాలి. సేవ్ తెలంగాణ - సపోర్ట్ బీజేపీ మా నినాదం. రెఫరెండం అని ఎవరు అన్నారో వాళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తెలంగాణ ప్రజల మద్దతు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు, ఉద్యమకారుల సపోర్టుతో గెలిచాం. ఆ రెండు బీఆర్ఎస్ కాంగ్రెస్సే కలిసాయి కానీ మేము ఎప్పుడు ఎవరిని కలవలేదు. ఎవరిని కలిసే ప్రసక్తే కూడా లేదు. సమస్యలపై ఎవరితోనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం . పనికిమాలిన ఆరోపణలు చేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి తీర్పు వచ్చిందో అదే రిపీట్ అవుద్ది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో ఓడించి తీరుతాం. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడమే మా నెక్ట్స్ టార్గెట్' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మల్యాల గ్రామపంచాయతీ ప్రజలు

## ఆశీర్వదిస్తే సర్పంచ్ బరిలో ఉంటాను అన్న సట్ల రాజన్న



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

మార్చ్ 6 గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల మల్యాల గ్రామానికి చెందిన సట్ల రాజన్న అనే నేను మల్యాల గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా గ్రామపంచాయతీని వీలైనంత తొందరలో డెవలప్మెంట్ చేస్తానని రోడ్లు లేక వర్షాకాలంలో దొంగ పెల్లి నగర్ మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మారుమూల గ్రామాలన్నీ నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని దీనితో నేను ముందుకు వచ్చి నా గ్రామ పంచాయితీ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలు చేస్తూ ఉంటానని చెట్ల రాజన్న విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు





## కెరీర్ గైడన్స్ బుక్లెట్ ఆవిష్కరించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త డా.ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం "స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్లెట్)" అనే ఒక పుస్తకాన్ని రూపొందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తిచేసిన వెంటనే చదివిన ఉన్నత చదువుల కొరకు,ప్రతి విషయాన్ని క్లుప్తంగా బుక్లోట్లో పొందుపరిచిందని తెలిపారు.రూపొందించబడిన కెరీర్ గైడెండ్స్ బుక్లెట్ దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు.భువనగిరి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారందరికీ ఈ బుక్లెట్లను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ రంగరాజన్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య,ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### ప్రతి జర్నలిస్ట్ కి టీజేయు అండగా ఉంటుంది

### -తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06) జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ కి టీజేయు అండగా ఉంటుందని,జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీజేయు అని అన్నారు.జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి పట్టాలు అందజేయాలనీ,ఇందిరమ్మ గృహ పథకంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకి ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని,జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని,50 సంవత్సరాలు దాటిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు 15 వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్,ఉపాధ్యక్షులు నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో అవార్డు

## పొందిన మోహన్ నాయక్ కు ఐటీడీఏ పీవో అభినందనలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 06

శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల లో ప్రతిభ కనపరచిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జాతీయ స్థాయి అవార్డు అదిలాబాద్ జిల్లాకు దక్కడం ఇదే ప్రథమం. గిరిజన గాయకుడు పవార్ మోహన్ నాయక్ 25 సంవత్సరాలుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యక్రమాలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాల పై, ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు పొంది గుర్తింపు తెచ్చుకున్నారు. జిల్లా ఉత్తమ గాయకుడి గా అవార్డులు అందుకున్నారు. ఢిల్లీ కేంద్రం లో జరిగిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో తన ప్రతిభను చాటి జాతీయ స్థాయి అవార్డు ను పొందారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ఐటిడిఏ అధికారి పిఓ కుష్బూ గుప్త, మోహన్ నాయక్ కు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ తన ప్రతిభను చాటుతూ అత్యున్నత జాతీయ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు రాబోవు తరాలకు తన కళా నైపుణ్యంతో ఎంతోమందిని తీర్చిదిద్ది వారి నుండి ప్రతిభ చాటాలని కోరారు.

# మార్చి 8 న ఛలో ఏటూరునాగరం

## జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మార్చి 6 గంగారం మండల కేంద్రములో ఈ రోజు ఏర్పాటు చేసిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి సమావేశంలో జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం మాట్లాడుతూ మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళా శ్రామికుల ను గౌరవించిన రోజు మహిళలకు పని గంటలను తగ్గించి ఓటు హక్కు కావాలని మహిళలపై అణచివేతకు కారణమైన బూర్జువా వర్గ వారసత్వాన్ని పరద్రోలండి అంటూ వేలది మంది మహిళలు వెలుగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందినీ కోల్పోయిన ట్రయంగిలు ఫ్యాక్టరీ దుర్ఘటన స్మరించుకుంటూ మార్చి 8న.1910 లో కోపెన్ హెగన్లో రెండవ అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్ట్ యోధురాలు క్లారా జెట్కిన్ మార్చి 8న అంతర్జాతీయను కలిగి ఉందని మహిళల హక్కులు ఉద్యమాన్ని గౌరవించి మహిళలకు విశ్వవ్యాప్త ఓటు హక్కును సాదించింది కాబట్టి ఆ రోజును అంతర్జాతీయ శ్రామిక మహిళాడినంగా జరుపుకోవాలని ప్రధిపాదించింది .ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించే ఇప్పటికీ 115 సం.రాలు కావస్తున్నది క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్ణయించబడింది.ఈ దినోత్సవం మొదటగా 1911 లో జర్మనీ.ఆస్ట్రియా.డెన్మార్క్.స్విజ్జర్లాండ్ లో జరుపబడింది.1913 లో రాష్యలో మొదటిసారి జరిగింది.గత రెండు దశాబ్దాలలో ప్రపంచ జనాభా 40%పెరిగితే నిరుపేద మహిళల సంఖ్య 50% పెరిగింది.గ్రామీణ ప్రాంతనకు చెందిన పేదరికం కారణంగా పట్టణాలకు తరలిపోవడం .జీవనోపాధి.కోసం విదేశాలకు.తరలి వెళ్ళడం.భర్తలను కోల్పోవడం.విడాకులు ఆర్థిక సామాజిక కారణాల వల్ల కుటుంబం ముక్కలు చెక్కలు కావడం వంటి కారణాల వల్ల నిరుపేదలు మహిళలు నానాటికీ పెరిగిపోతోతున్నారని.మన దేశంలో మహిళలు ఆద్యాధిక గ్రామీణ ప్రాంతంలోని ఉన్నారని రైతంగా రైతుకూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య.దోపిడీ దౌర్జన్యాలకు గురి అవుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్య సమితి ఆదివాసీ మహిళల కోసం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం.భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధనల డ్యార.స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించాబద్దయని మరో పక్క భారత రాజ్యాంగ ఆడ.మగా.సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది.తండ్రి సంపాదించిన ఆస్తిలో కొడుకులతో సమానంగా కూతుర్లకు కూడా సమానంగా జరపాలని.హిందూ వారసత్వ చట్టని 1986లో ఎన్టటీ రామారావు సవరణలు చేశారు.మార్చి 8న మహిళా దినోత్సవం రాష్ట్ర సదస్సును ములుగు జిల్లా ఏటూరునాగరం కేంద్రంలో ఉదయం 11గం.లకు ఐ టి డి ఎ ప్రాంగణం నుండి ర్యాలి నిర్వహించడం జరుగుతుందని.అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరిగుతుందని.ఆదివాసీ ప్రజలు ఆదివాసీ మహిళలు కార్యకర్తలు ఉద్యోగులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## పట్టుభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చ్ 06

పట్టుభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల ఉట్నూర్ మండలంలోని గురువారం అంబేద్కర్ చౌక్ బిజెపి పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు భానోత్ జగన్ గూగుల్లావత్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది తమ పార్టీ ప్రభుత్వం అన్నారు. అంజిరెడ్డిని గెలిపించిన పట్టుభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పవన్ దేవిదాస్. టేకం హరిప్రసాద్. శ్రీకాంత్. వెంకటేస్. దేవిదాస్. రవి లింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయినా బిక్షపతి – సుజాత కుమారుడు పరశురాం యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండారి,తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ నిరంజన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లో నెమరగోముల మాజీ సర్పంచ్ సంకూరి నాగరాజు బావమరిది జలగం శ్రీనివాస్ – రేఖ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,అవుషాపూర్ మాజీ సర్పంచ్ డొంకెని బిక్షపతి గౌడ్,అవుషాపూర్ మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,ఘట్కేసర్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,అవుషాపూర్మాజీ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య,నాయకులు సంకూరి బాలయ్య,ముద్దం లక్ష్మణ్ యాదవ్,ముద్దం మల్లేష్ యాదవ్,కొలిచెలిమ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన క్రీడ పాఠశాల క్రీడాకారుల ఎంపిక పోటీలు





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 6 గిరిజన క్రీడ పాఠశాలల కొరకు గురువారం జిల్లా స్థాయి క్రీడ పరీక్ష పోటీలను నిర్వహించడం జరిగింది , ఇందులో బాలికలు 105, బాలురు 64, నాలుగో తరగతి చదువుతున్న గిరిజన క్రీడాకారులు, 28 పిఈటిస్ పి డి స్, 30 పేరెంట్స్ హాజరు కావడం జరిగింది, ఈ క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు 9 అంశాలలో నిర్వహించడం జరిగింది, అత్యంత ప్రతిభ కనబరిచిన వారు, బాలురు ఈనెల 10 తేదీన ఉట్నూరు జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు, ఈనెల 12 బాలికల కు ఆసిఫాబాద్ లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు, మరియు 20 మంది క్రీడాకారులను ఈనెల 19 న హైదరాబాద్ బోయినపల్లి లో ఉన్న వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ఎంపిక పోటీలకు పంపబడుతుందని గిరిజన క్రీడా అధికారి బండ మీనారెడ్డి తెలిపారు, డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఈ పాఠశాల నుంచి 25 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగింది, ఈ పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి దాదాపు 140 రాష్ట్ర జాతీయ స్థాయికి క్రీడలో పాల్గొనడం జరిగిందని ఇక్కడ మూడు క్రీడాంశాలలో శిక్షణ ఇవ్వబడుతుందని, కావున క్రీడ పాఠశాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏసీఎం ఓ పి ఉద్దవ్ , జి సి డి ఓ శకుంతల, ఎ టీ డి ఓ చిరంజీవి, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు, మనోహర్, పేట సెక్రెటరీ కృష్ణమూర్తి, కోచస్ విద్య సాగర్ అరవింద్ తిరుమల్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు బిక్కు, షేకు, వనిత, కనక వెంకటేష్, రాజేందర్ ప్రసాద్, సుందర్ సింగ్, అరవింద్, మంగవతి, తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం సంగెం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జక్కా రాములు యాదవ్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.వారితో పాటు మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దేశాయిపల్లి మాజీ ఉపసర్పంచ్

## కుటుంబాన్ని పరామర్శిస్తున్న కొమ్మిడీ రాకేష్ రెడ్డి

జన సముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి):

దేశాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిఅతిథి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి లి వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, దేశాయి పల్లె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, కర్ర తిరుపతిరెడ్డి, సమ్మిరెడ్డి,కర్ర రాంగోపాల్ రెడ్డి, దావు రాజిరెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం



# బీబీనగర్ డంపింగ్ యార్డ్ ను జనవాసాలకు దూరంగా తరలించాలి

**ఎయిమ్స్ బయో మెడికల్ వ్యర్థాలను గ్రామంలో డంపు చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు**

**-బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు పిట్టల అశోక్**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ ఎయిమ్స్ బయో మెడికల్ వ్యర్థాలను బీబీనగర్ గ్రామ జనవాసాల మధ్య డంపింగ్ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు డంపింగ్ యార్డ్ ను సందర్శించడం జరిగింది.అనంతరము బీబీనగర్ ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ నిర్దేశిత స్థలంలో కాకుండా అనుమతులు లేని పోచంపల్లి రోడ్డులో జనవాసాల మధ్య ఉన్న పీర్లగుట్ట వద్ద డంపింగ్ యార్డ్ నిర్వహించడం ఎంతవరకు సబవని వారు అధికారులను ప్రశ్నించారు.డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న దుర్గంధము,పొగ ఘాటైన వాసనలు వలన లేప్రాసి కాలనీ వాసుల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా తీవ్ర మనోవేదన గురవుతున్నారని వారు అన్నారు.లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన జైనపల్లి రోడ్డులో గల డంపింగ్ యార్డ్ ను ఎందుకు వినియోగంలోకి తీసుకువస్తలేరని వారు ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు.బీబీనగర్ గ్రామానికి సంబంధించిన వ్యర్థాలు మరియు ఎయిమ్స్ హాస్పిటల్ యొక్క బయో మెడికల్ వేస్ట్ ను పీర్ల గుట్ట వద్ద డంప్ చేసి కాల్చి వేస్తున్నారు.దీనివలన ఏర్పడిన విషవాయువులను పీల్చుకొని బీబీనగర్ గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు.ఎయిమ్స్ జీవ వ్యర్థాల వలన ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రబలుతాయని ప్రజలు రేడియేషన్ కు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.ఎయిమ్స్ దవఖాన పారిశుద్ధ్యం బీబీనగర్ గ్రామపంచాయతీకి సంబంధం లేని విషయమని అధికారులు ఎందుకు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని వారు ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు.జనవాసాలకు దూరంగా డంపింగ్ యార్డ్ ను తరలించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటుందని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,దేవరకొండ శ్రీనివాస్,పంజాల మహేష్ గౌడ్,వంగరి పరాంకుశం,మహమ్మద్ కుతుబుద్దీన్,పొట్ట శ్రీనివాస్,పంజాల ఈశ్వర్ గౌడ్,ముత్తూట్ అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు గా కర్క నాగరాజు నియామకం

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి కూకట్పల్లి ప్రాంతంలో మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించినారు. నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందె విదంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్



పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్ కుమార్, అజాజ్ , బాలరాజు, హమీద్, అశోక్, మరియు హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్ పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు నిందితుని నుండి

# 5,05,100/- రూపాయల విలువ గల 10 కిలోల 102 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్

మర్చి 6 మహబూబాబాద్ జిల్లామధ్యాహ్నం 03:30 గంటలకు పై అధికారుల ఆదేశాల మేరకు శనగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక మగ వ్యక్తి ఒక బ్యాగ్ తో ఉండి అనుమానాస్పదంగా పారిపోతుండగా అతనిని పట్టుకొని ఎందుకు పారిపోతున్నావని అడగగా అతను భయపడుతూ సరియైన సమాధానం చెప్పకపోవడంతో వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతనిని విచారించగా తన పేరు 1) బరున బరడ్ తండ్రి పేరు సంతోష్ బరడ్, వయసు: 25 సంవత్సరాలు, కులం బరడ్, వృత్తి: కూలి, నివాసము: బడఖరిడ, బానే మండలం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం అని తెలిపి అతను సూరత్ లో కూలి పనులు చేయగా వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి గోపాల్ అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు 10.102 కేజీ ల గంజాయిని కొని దానిని సూరత్ లో అధిక ధరకు అమ్ముటకు విజయవాడ మీదుగా వెళుతుండగా మహబూబాబాద్ వద్ద ట్రైన్ లో పోలీసులు తనిఖీ చేయుచున్నారని భయపడి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి తొర్రూర్ మీదుగా వరంగల్ వెళు ్లటకు గుర్తు తెలియని ఆటో ఎక్కగా బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనకి చేయుచున్నారని ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా అతని వద్ద నుండి రూరల్ ఎస్ ఐ వి దీపిక, మరియు తమ సిబ్బంది వి.అశోక్, జి. రవి, వి.ఉమ, బి.బాలరాజ్, ఎన్.



లింగారావు, జి.సంతోష్ కుమార్ మరియు జి. కిషన్ అను వారుపై నిందితుడిని రూరల్ పిఎస్ కు తీసుకుని రాగా ఏఎస్ఐ జాకీర్ గారు నిందితునిపై కేసు నమోదు చేయనైనది. పై నిందితుని వద్దనుండి 10 కేజీల 102 గ్రాముల గంజాయి మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకోనైనది. రూరల్ సీఐ పి.సర్వయ్య నిందితుడిని రిమాండ్ కు పంపనైనది. చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న రూరల్ సీఐ పి. సర్వయ్య ని, రూరల్ ఎస్ఐఐ దీపిక మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెనక్కి తీసుకోవాలి ఎస్ కే యం డిమాండ్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి, 6మహబూబాబాద్ పట్టణ పరిధిలో వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెనక్కి తీసుకోవాలని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసు అమలు చేయాలని కనీస మద్దతు ధర చట్టం ఎంఎస్పిని పార్లమెంట్లో ద్వారా చేస్తామన్న హామీని అమలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం దేశవ్యాప్త నిరసన నిరసన దీక్ష దినం పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష దినం నిర్వహించడం జరిగింది దీక్షకు నిరసన దీక్షకు సంయుక్త కిసాన్ మోర్చా కమిటీ కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్ష వహించగా వక్తలుగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జి సక్రు ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు ఏఐకేఎస్ ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్ నల్లపు సుధాకర్ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సనప పొమ్మయ్యలు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో థ మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 15 నెలల పాటు జరిగిన పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం పలు ధాపాలుగా చర్చలు జరిపి చివరకు రైతాంగానికి ఎమ్మెస్ స్వామినాథ సిఫారస్ అమలు చేస్తూ కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్ ద్వారా తెస్తామని రైతు రుణ విముక్తి చట్టాన్ని తేస్తామని కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు ను రద్దు చేస్తామని ఇక అనేక రకాల హామీలు రైతులకు ఇచ్చి మూడవసారి కూడా అధికారంలోకి వచ్చిన నేటికీ హామీలను నెరవేర్చక పోగా మళ్ళీ మూడు నల్ల చట్టాలను దొడ్డిదారిన భారత నూతన వ్యవసాయ మార్కెట్



ముసాయిదా బిల్లు ద్వారా ముందుకు తీసుకొస్తుంద ని ఆవేదన వ్యక్తం చేశారు ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టె బిల్లులను మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకొస్తుంద ని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయని యెడల దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమం తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.వివిధ సంఘాల నాయకులు గునిగంటి రాజన్న మేక వీరన్న ఎస్కే బాబు భాస్కర్ రెడ్డి చింతకుంట వెంకన్న తో పాటుగా వీరికి సంఘీభావంగా కార్మిక సంఘాల నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న రేష పెల్లి నవీన్ లు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో చెరువులు నిండబోతున్నాయి.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బస్వాపురం రిజర్వాయర్ నుండి కాలువ ద్వారా కచ్చు బాయ్ చెరువు నింపడానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు తన సొంత నిధులతో ఎంతో కృషి చేసి చెరువును నింపడం జరిగింది. ఆ చెరువు నుండి పెంచికల్పహాడ్ బాలంపల్లి కేసారం రామచంద్రాపురం చందుపట్ల చెరువులకు వెళ్లడానికి ఈరోజు కాలువ మరమ్మత్తులు చేయించడం జరిగింది. భువనగిరి మున్సిపాలిటీ తాజా మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు గార్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నాడని భువనగిరికి తూర్పుదిక్కు ఉన్న చెరువులను నింపడానికి ఎంతో కృషి చేస్తున్నారని రైతు కుటుంబం వచ్చిన ఎమ్మెల్యే గారికి రైతుల సమస్యలు బాధలు తెలుసని వారి యొక్క సమస్యలను పరిష్కరించడంలో మన ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటాడని అన్నారు. పంటలు ఎండిపోతున్న సమయంలో ప్రాజెక్టు కాల్వ పనులు పూర్తి కాకున్నా తాత్కాలిక పరిష్కారంతో కాలువల నుండి నీళ్లు తేవడానికి కృషి చేశారని అన్నారు. రైతులు ఎంతో ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల యాదగిరి, సురుపంగ చందు, సిలివేరు నర్సింగ్ రావు, బర్రె నరేష్, పన్నాల మల్లికార్జున్ రెడ్డి, కాశపాక దామోదర్, రామకృష్ణ, భువనగిరి ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా

## వనపర్తి పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్

వనపర్తి జిల్లా మర్చి 06 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ అన్నారు గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు ఎవరైనా బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ తెలియజేశారు. అత్యవసర సమయంలో బాలల కోసం ఏర్పాటుచేసిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 112, 100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించగలరని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు సంబంధించిన వివిధ రకాల బాలలకు సంబంధించిన పోస్టర్లను ఎస్ఐ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్రిచ్ వర్కర్ కె నరేష్, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.06) జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లక్ష్మరెడ్డి కాలనీలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లీ నాగదేవతా మరియు నవగ్రహ విగ్రహ,ప్రతిష్ఠా కార్యక్రమ మహొత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలో ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యదాద్రి నరసింహునికి స్వరానగిరీశుని బహుమానం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు శ్రీ మాన్ మానేపల్లి రామారావు,మానేపల్లి మురళీకృష్ణ,మానేపల్లి గోపికృష్ణ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.శ్రీ వేంకటేశ్వర స్వామి వారు తన వివాహ సమయంలో లక్ష్మి నరసింహ స్వామి వారిని ఆరాధించి నివేదనలు చేసినట్లు వేంకటచల మహాత్మ్యం తెలుపున్నది.



# గోకుల్ పాల కేంద్రాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేష్ రావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి. 6.3.25బాలానగర్ డివిజన్ కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంద్ర కృష్ణ ఏర్పాటు చేసిన గోకుల్ పాల కేంద్రా ప్రారంభోత్సవంలో వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి పాల కేంద్రాన్ని ప్రారంభించారు, స్వయం ఉపాధి ఎంచుకున్న రాజేంద్ర కృష్ణను అభినందించి, కస్టమర్లకు కల్తీ లేని పాలను అందిద్దామన్న మంచి ఉద్దేశంతో, రాజేందర్ కృష్ణ మొదలుపెట్టిన ఈ పాల కేంద్రం లోని సేవలను కాలనీ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని, అలాగే రాజేంద్ర కృష్ణ వ్యాపారానికి సహకరించి అభివృద్ధి పరచాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానికులకు తెలియజేశారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ని రాజేంద్ర కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు రమేష్, లక్ష్మణ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, మహిళా మోర్చా నాయకులు శివరంజని ,వాణి నాయుడు, రూప, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, పాశం శ్రీనివాస్, సిద్దు ,గణేష్ ,సమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ పునర్నిర్మాణం శంకుస్థాపనకు ఆహ్వానం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో శ్రీశ్రీశ్రీ కట్టపోచమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణం చేయుటకుగాను భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన పోచారం మున్సిపల్ నాయకులు.

## అభయాంజనేయ స్వామి 5వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న వడ్డేపల్లి రాజేష్ రావు



జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25

కూకట్పల్లి పరిధిలో వివేకానంద నగర్ కాలనిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం నందు వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం యొక్క 5'వ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి సతీమణి యామిని తో కలిసి అభయాం జనేయ స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని సతీ సమేతంగా స్వామి వారి దివ్యదర్శనం చేసుకుని హను మాన్ చాలీసా చదివారు, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులకు వేదఆశీర్వచనం ప్రసాదించాగా, ధార్మిక కార్యక్రమాలతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అభయ ఆంజనేయ స్వామిని వారు వేడుకున్నారు.





## లిటిల్ కిడ్జ్ కేర్ సెంటర్ ని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పద్మా నగర్ ఫేస్ –2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్ : మార్చి 6 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతు న్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# యాదాద్రి భువనగిరిజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్షా సమావేశం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి గారి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ గారు మరియు జిల్లాలోని వివిధ మండలాలలోని శాఖ గ్రంథాలయాలలో పనిచేయుచున్న గ్రంథా పాలకులు పార్ట్ టైం వర్కర్స్. పార్ట్ టైం స్వీపర్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉద్యోగులకు తగు సూచనలు చేసినారు ఉద్యోగులు సమయపాలన పాటించవలనని. గ్రంథాలయాలు ఉదయం సాయంత్రం పనివేళలో తెరిచి ఉండవలెనని తెలిపినారు స్థానిక స గ్రామపంచాయతీల నుండి గ్రంథాలయ సెస్సు వసూలుకు కృషి చేయవలెనని తెలిపినారు. అదేవిధంగా గ్రంథాలయాలలో నూతన సభ్యులను చేర్పించవలెనని తెలిపినారు త్వరలో మోత్కూరు బొమ్మలరామారం శాఖ గ్రంథాలయాలకు నూతన ఫర్నిచర్ కొనుగోలు చేస్తామని తెలిపినారు జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపారు రీడర్స్ కోరిన పుస్తకాలను కొనుగోలు చేయుటకు ప్రతి గ్రంథాలయములో ఆన్ డిమాండ్ రిజిస్టర్ ను ఏర్పాటు చేయవల నని తెలిపినారు గ్రంథాలయాల పరిసరాలను గ్రంథాలయం లోపల పరిశుభ్రంగా ఉంచవలనని తెలిపినారు.

# అత్యంతాదునిక వసతులతో విజేత ఇన్ లక్సరీ హెచ్ఆర్ఆర్ కాంప్లెక్స్

## ప్రారంభించిన ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 6

మహబూబాబాద్ జిల్లాలో విజేత ఇన్ లక్సరీ హెచ్ ఆర్ ఆర్ కాంప్లెక్స్, బైపాస్ రోడ్,మహబూబాబాద్.అత్యంతాదునిక వసతులతో నిర్మితమైన విజేత ఇన్ లక్సరీ సి హెచ్ ఆర్ ఆర్ సముదాయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ ప్రారంభించారు. గురువారంనాడు స్థానిక బైపాస్ రోడ్డులోని చాపల రంజిత్ రెడ్డి కాంప్లెక్స్ నందు జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్, డా. చాపల రంజిత్ రెడ్డి ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. నిర్వాహకులు జయంత్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ ప్రజలకు విజేత ఇన్ లక్సరీ రూమ్స్ అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హైదరాబాద్ సిటీని తలపించే రీతిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూమ్స్ ఉన్నాయని అన్నారు. ఇక్కడికి వచ్చే టూరిస్టులకు, వీఐపీలకు స్పెషల్ సూట్స్ కూడా ఉపయోగపడతాయని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈకార్యక్రమంలో డా. ప్రమోద్ రెడ్డి, డా. జగన్మోహన్ రావు, డా. అన్నపూర్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు, గోనె శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సదస్సును విజయవంతం చేయండి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 6

మహబుబాబాద్ జిల్లాలో అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపునిచ్చారు.మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను టి పి టి ఎఫ్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్త్రీ సామాజిక, ఆర్థిక, రాజకీయ చిత్రపటంలో వ్యవస్థాపరమైన చెప్పుకోదగ్గ మార్పులు కనిపిస్తున్నాయని దీని వెనుక దశాబ్దాల పోరాటాలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఈ మార్పులు కేవలం బాహ్య పరమైనవేనని, ఇదంతా ఒక మిధ్య అని పేర్కొన్నారు. స్త్రీలు వ్యక్తిగతంగా లింగ వివక్షకు గురికాకుండా సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంలో వ్యవస్థాపరమైన మార్పులు వచ్చినప్పటికీ ఇంకా పని ప్రదేశాలలో మహిళలకు సురక్షిత వాతావరణం లేదని పని వేళల్లో, రవాణాలో మహిళలు సాఫీగా ఉద్యోగం చేసే, ప్రయాణించే పరిస్థితులు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్త్రీ అభివృద్ధే దేశాభివృద్ధి అనే నినాదంతో మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఒక సామాజిక బాధ్యతగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు రాచకొండ ఉపేందర్ సీనియర్ కార్యకర్తలు సోమ విష్ణువర్ధన్, కె గిరిజ, బి అంజయ్య, గణపురం బిక్షపతి, సజ్జనము విద్యాసాగర్, గుండ్ల విజయ్ కుమార్, కే వెంకటేశ్వర్లు, తీగల రమేష్, గునిగంటి శ్రీను, విఎండి రఫిక్, జి సరిరాం, బి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న జెసిబి టిప్పర్ సీజ్:

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 6: గోదావరి నది నుండి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి జెసిబి టిప్పర్ సీజ్ చేసినట్టు జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు, జైపూర్ ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన జిమ్మిడి నాగరాజు అనే వ్యక్తి గతంలో గోదావరి నది నుండి ఇసుకను అక్రమంగా తరలించి ఒకచోట ఉంచి అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడని గురువారం రోజున అర్ధరాత్రి ఇసుకను జెసిబి సహాయంతో లారీలో నింపుకొని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి వాహనాలను పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు అక్రమ రవాణాకు పాల్పడుతున్న జిమ్మిడి నాగరాజు, సయ్యద్ గౌస్ కరీం ఉల్లా, మహమ్మద్ రియాజ్, ధర్మాజీ సంతోష్, గౌండ్ల మల్లయ్య, మహమ్మద్ సాదిక్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు (టిప్పర్ నెంబర్ (TS-19-TA-7786) JCB నెంబర్ (TS-02-EQ–7463 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు



## కన్నుల పండుగగా "గోదాదేవి, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం. ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25జీడిమెట్ల డివిజన్ 132 గోదావరి హోమ్స్ లోని "వెంకటేశ్వర స్వామి దేవాలయం" నందు నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, రాజు యాదవ్, శ్రవణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్. తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, కోశాధికారి కె .రామాచారి, కాలనీవాసులు సుమేద్ సింగ్, రాంబాబు, సాయిబాబా, కిష్టయ్య, చంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు బావమరిది జలగం శ్రీనివాస్ – రేఖ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,తంతరపల్లి భాస్కర్ గౌడ్,కొరిమిల్ల గణేష్ రెడ్డి,ఆముదాల సౌశీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

జనసముద్రం న్యూస్ :మార్చి 6 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ఫ్రెండ్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

# కాపర్ వైర్ చోరీ చేసి పట్టుబడ్డ యువకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్)తేదీ:04.3.2025 రోజున చొప్పదండికి చెందిన బద్దం వెంకట్రెడ్డి అను వ్యక్తి తను నడిపిస్తున్న శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపు యొక్క గోదాంలో ఉన్న కాపర్ వైరుని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న క్రమంలో చొప్పదండి నందు వెహికల్ చెకింగ్ చేస్తున్న సమయంలో బస్టాండ్ దగ్గర ఇద్దరు వ్యక్తులు ఒక పెద్ద సంచితో అనుమానస్పదంగా కనిపించిన వారు పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో పట్టుకోవడం జరిగింది. వారి పేర్లు తెలుసుకునగా గోగులకొండ మహేష్, కడారి అభిషేక్ గా గుర్తించడం జరిగింది. వారి వద్ద సంచిలో రాగి తీగ లభించింది. విచారించగా వారు తేది: 25.02.2025 రోజున సుమారు రాత్రి రెండు గంటల ప్రాంతంలో గోగులకొండ మహేష్ రామ్ టెక్ శివప్రసాద్, కడారి అభిషేక్ స్నేహితులు వీరు ఈజీ మనీ కోసం దొంగతనాలకు అలవాటు పడ్డారు. గోగులకొండ మహేష్ శివప్రసాదులు ఇదివరకు వేములవాడలో బైక్ దొంగతనంచేసి జైలుకు వెళ్లి వచ్చినారు. కడారి అభిషేక్ గంజాయి విక్రయిస్తూ చొప్పదండి పోలీస్ వారికి దొరికి జైలుకు వెళ్ళినాడు. వీరు ముగ్గురు కలిసి శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ నందు కాపర్ వైర్ దొంగతనం చేసి చొప్పదండికి చెందిన గుండేటి హరీష్ సహాయంతో చింతల ప్రసాద్ అనే వ్యక్తికి రాగి సుమారు 100 కిలోలు అమ్మగా వచ్చిన 35 వేలు రూపాయలలో మహేష్ 20 వేలు తీసుకొని మిగతావి శివ, అభిషేక్, హరీష్ లు తీసుకున్నారు. 20 వేలతో మహేష్ మొబైల్ ఫోన్ కొన్నాడు. విచారణలో భాగంగా వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో గోగులకొండ మహేష్ మరియు కడారి అభిషేక్ లు దొరికినారు మహేష్ వద్ద నుంచి 50



కిలోల కాపర్ వైరు మరియు ఒక ఐక్యూ మొబైల్ ఫోన్ సీజ్ చేస్తూ వారిని రిమాండ్ గురించి మేజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేయడం జరిగిందని చొప్పదండి ఎస్సై అనూష తెలిపారు.



## విక్టరీ మ్యారేజ్ బ్యూరో ప్రారంభం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి లో విక్టరీ మ్యారేజ్ బ్యూరో ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిలు కుశంగళ సంజీవ మరియు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు %ఖుజ% కిరణ్ కుమార్ గార్లతో ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఇట్టబోయిన గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కడారి వినోద్ కుమార్, నక్క లక్ష్మన్,దొంత సత్యం రావుల రాజు, రైల్వే ఎల్లయ్య,పెంట నితీస్, నాగారం సూరజ్,జగదీశ్,మల్లెల ఉపేందర్, సున్నం వెంకటేష్,కోట నర్సింహా నేత, పెండెం భాస్కర్,కొండా యాదగిరి, బీతోజు నాగచారీ,చింతమల్ల కృష్ణ, అంకం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.06)

జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణంలో ఓప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నవతెలంగాణ విలేఖరి కుమారస్వామి సోదరుని కూతురు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందరరెడ్డి.అనంతరం నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు కుటుంబసభ్యులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కాశి విశ్వనాథ సమేత అన్నపూర్ణేశ్వరి దేవాలయంను వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు భూమి పూజ ప్రారంభించారు

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25



కూకట్ పల్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి అనే దేవస్థాన ప్రాంగణమునందు నూతనంగా శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి దేవాలయ నిర్మాణం పనులు ప్రారంభం సందర్భంగా గురువారం రోజున (వి.ఎన్.ఆర్ ట్రస్ట్) చైర్మన్ శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతుల కరకమలములచే భూమి పూజ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ఆ పరమశివుని కృపతో ఆలయ నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి కావాలని వచ్చే సంవత్సరం శివరాత్రి వరకు శ్రీ కాశీ విశ్వనాథ మరియు అన్నపూర్ణేశ్వరి దేవతల దర్శన భాగ్యం భక్తులకు కలగాలని మనస్ఫూర్తిగా శివపార్వతులను వేడుకొని దృఢ సంకల్పం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అయినేని సుదర్శన్ రావు,నాయినేని సూర్యారావు, కుర్మయ్యగారి సుదర్శన్ రావు,వడ్డేపల్లి భూపతి రావు,వడ్డేపల్లి మురళీధర్ రావు,గొట్టిముక్కుల భాస్కర్ రావు, భగవాన్, కిషోర్, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి ను కలసి వినతి పత్రం అందజేసిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు : బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ మార్చి 06

ఉట్నూర్ : అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి డా.ఎ.శరత్ ను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గురువారం ఆయన ఛాంబర్ లో కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని నూతన ఐటిడిఎ భవన నిర్మాణానికి 15కోట్లు,నూతన స్టడీ సర్కిల్ నిర్మాణానికి 2 కోట్లు,నూతన రాజ్ గోండు సేవ సమితి గుస్సాడి గుట్ట వద్ద నూతన భవన నిర్మాణానికి 1కోటి రూపాయలు,పాత ఉట్నూర్ నుండి కొమ్ముగూడ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా!!భూక్యా మురళి నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 6

మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎంకె కన్వెన్షన్ హాల్ నందు సీనియర్ జర్నలిస్ట్ వేల్పుల రాజేష్ - ప్రసన్నలత గార్ల కుమారుడు సాయి చైతన్య - రియా గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ డా భూక్యా ఉమా - మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం రమ- నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్,బండారు దయాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, దామరకొండ ప్రవీణ్, పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ సాంబయ్య,ఆమినాపురం మాజీ ఉపసర్పంచ్ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, పాల్గొన్నారు...



## జై శ్రీమన్నారాయణ స్వర్ణ గిరి వన్ ఇయర్ వార్షికోత్స వాలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

స్వర్ణగిరి దేవస్థాన స్టాఫ్ సభ్యులు(కుటుంబ సభ్యులు)అందరికీ అనేకనేక శుభాభినందనలు మరియు ఆ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు మన స్వర్ణగిరీ దేవస్థానం ఆవిర్భవించి ఒక సంవత్సర కాలం పూర్తి అయ్యింది. అస్మత్ ఆచార్యులు పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాసనములతో దేవాలయ వ్యవస్థాపక నిర్మాణ ధర్మకర్త అయిన శ్రీమాన్ మానేపల్లి రామారావు మరియు వారి కుమారులు శ్రీమాన్ మురళికృష్ణ , గోపీకృష్ణ ఆధ్వర్యంలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు మనకి దర్శనం ఇచ్చి 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మీ అందరికీ శుభాభినందనలు మరియు స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము..



## జనసేన నాయకులను సన్మానించిన రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షుడు చిన్నారి జయరాం

రాయచోటి మార్చి,6(జనసముద్రం న్యూస్) గురువారం రాయచో టౌన్ భాను హరి మినీ ఫంక్షన్ హాల్ నందు రాజంపేట పార్లమెంట్ జనసేన ఇన్చార్జ్ అతికారి కృష్ణ గారిని మరియు ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాసులు భాను హరి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా సన్మానించి మార్చి 14వ తారీఖున జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం గురించి జరగబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ మార్చి 14 జరిగే పిఠాపురం సభకు జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సభతో జనసైనికుల సత్తా చూపాలని పిలుపునిచ్చారు అనంతరం చలో పిఠాపురం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో , టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు, జనసేన నాయకులు బుడ్డా నాగభూషణం, గురిగింజ కుంట, రెడ్డి ప్రసాద్ నాయుడు, ప్రదీప్ ,వెంక టేశ్వర్లు ,బుల్లెట్ విజయ్, పగడాల రాజేష్,పాలెం సాయికుమార్, దేశ బోయిన నవీన్ కుమార్, ముద్దుశెట్టి రామయ్య,ఆంజనేయులు. , కోలా వినయ్ పాయసం మల్లికార్జున్ జనసేన పార్టీ వీర మహిళ రెడ్డి రామాశ్రీనివాసులు జనసేన పార్టీ అన్ని కమిటీల నాయకులు పాల్గొన్నారు.



## శావల్యాపురం తహసీల్దార్ కు షోకాజ్ నోటీసులు

జనసముద్రంన్యూస్, మార్చి 6, పల్నాడు జిల్లా.

శావల్యాపురం మండల తహసిల్దార్ సుజాతకు ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. విధి నిర్వహణలో అలసత్వం పలు ఫిర్యాదుల నేపథ్యంలో జనవరి నెలలో నరసరావుపేట ఆర్డిఓ శావల్యాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఉన్నతాధికారులు ఎమ్మార్వో కు 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని షోకాజు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం తహసిల్దార్ వ్యక్తిగత సెలవులో ఉన్నారు.



## పెన్షన్ సొమ్ముతో పరారైన సచివాలయ 3 ఉద్యోగి సెల్ఫీ వీడియో కలకలం

జనసముద్రంన్యూస్, మార్చి 6, పల్నాడు జిల్లా, దాచేపల్లి.

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి సచివాలయం -3 లో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేసే లక్ష్మీ ప్రసాద్ గత 3 రోజుల క్రితం 1 తేదీన వృద్ధులు ,వికలాంగులు వితంతువులకి పంపిణీ చేయవలసిన 11 లక్షల 12,500 రూపాయల పెన్షన్ డబ్బులతో పరారయ్యాడు. దీనితో దాచేపల్లి కమిషనర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తాజాగా వెల్ఫేర్ అసిస్టెంట్ సంపతి లక్ష్మీప్రసాద్ సెల్ఫీ వీడియో ద్వారా తప్పును తన ఒప్పుకున్నాడు. ఆన్లైన్ బెట్టింగులు వేసి డబ్బులు పోగొట్టుకొని మోసపోయానని తాను చేసిన తప్పుకు రెండు రోజులుగా తమ భార్య పిల్లలు ఏమీ తినలేదని వాపోయాడు. తనకు ఒక నెల రోజులు గడువు ఇస్తే తన తల్లిదండ్రులను అడిగి తిరిగి నగదును చెల్లిస్తానని మరలా ఇటువంటి తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని, భార్యా పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధపడ్డామని జిల్లా కలెక్టర్, దాచేపల్లి కమిషనర్ వారు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డాడు.




## ఈనెల 16న మాచర్లలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ.

జనసముద్రం న్యూస్ మాచర్ల మార్చి 6. గురువారం రోజు (6/3/2025) సత్తెనపల్లి పట్టణంలోని వడ్డెర సంఘం కార్యాలయ ఆవరణలో వడ్డెర షార్ప్ థింకింగ్ అసోసియేషన్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ ZPTC బత్తుల వెంకటస్వామి అధ్యక్షతన, నియోజకవర్గ వడ్డెర సంఘ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వడ్డె ఓబన్న విగ్రహ కమిటీ చైర్మన్ కొమెర అనంతరామయ్య మాట్లాడుతూ మార్చి 16 వ తేదీ ఆదివారం మాచర్ల పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగనున్నందున, ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి ప్రాంత వడ్డెర కులస్తులంతా భారీగా తరలివచ్చి ఆ మహోన్నతమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగించిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వడ్డెర వెల్ఫేర్ బోర్డు మాజీ సభ్యులు కొమెర వీరాంజనేయులు, కొమర దుర్గారావు, చల్లా పిచ్చయ్య మాస్టారు, తురకా వీరాస్వామి, పల్లపు ధర్మారావు, ఒంటిపులి నాగేశ్వరరావు, దేవళ్ళ రాంబాబు, బత్తుల శ్రీను, కుంచపు శ్రీను, తమ్మిశెట్టి ఏడుకొండలు, కుంచపు గంగరాజు, తన్నీరు నరసింహారావు, చల్లా అంజి, గుంజి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారినీ దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్ మార్చి 6 పోలవరం ప్రతినిధి

శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి 68వ కూడా వార్షికోత్సవ తిరునాళ్ల సందర్భంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న అమ్మవారికి పూజా కార్యక్రమాలుచేసి,దర్శించుకనిపోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తిరునాళ్లు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ...జీలుగుమిల్లి మండలంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొన్నటి వరకు ఒక్క శాసనసభ్యులు లేరు. నేడు నేను శాసనసభ్యులుగా ఉన్నానంటే అమ్మవారి కృపయే అని నేను బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. అమ్మవారి 68వ వార్షికోత్సవ తిరుణాలు, మునుపేన్నడు లేనివిధంగా, సుమారు పాతికమంది కమిటీ సభ్యులను నియమించి, అంగరంగ వైభవంగా చేయడానికి, మా వంతు సహాయంతో, దాతలు సాకారంతో, అమ్మవారి దయతో ముందుకు వెళ్తున్నాము.కొన్ని మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి అసాంఘిక కార్యక్రమలు, అవాంఛనీయ సంఘటనలు, అపశృతులు జరగకుండా ఈ వారం రోజులు పోలీసు డిపార్ట్మెంట్ వారు పర్యవేక్షణలో ఉంటుంది. నేను కూడా ప్రతి గంట గంటకు పరిస్థితులు గురించి ఆరా తిస్తుంటాను అని తెలిపారు. భక్తులందరూ ,కుటుంబ సభ్యులతో వచ్చి, అమ్మవారిని దర్శించుకుని, సకల ఐశ్వర్యం, ఆరోగ్యలతో ఉండాలని,యావత్ మంది భక్తులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ



కార్యదర్శి గడ్డమనుగు రవి, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , సుంకువల్లి సాయి , గుడ్ల రాంబాబు , ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరావు , కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం

## మండల తాసిల్దార్ కు వినతి పత్రము సమర్పించి యున్నారు

దొనకొండ మార్చి 06 జన సముద్రం : మండలంలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రీ–సర్వే ప్రాజెక్ట్ లో భాగముగా గ్రామ సర్వేయర్లు పూర్తిగా ఒత్తిడికి లోనవుతున్నారని మరియు అనారోగ్యాలకు గురి అవుచున్నారని కావున ఈ క్రింది సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం, దొనకొండ మండలము వినతి పత్రము సమర్పించియున్నారు. 1 ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితి 4 నెలలు ప్రకారం రీ సర్వే చేయుటకు అవకాశము కల్పించగలరని కోరుకుంటున్నాము.2 విస్తీర్ణము ఆధారముగా కాల పరిమితిని పెంచి వెసులుబాటు కల్పించ గలరని కోరుకుంటున్నాము. 3 ఆఫీసు యెక్క పని వేళలలో మాత్రమే పని చేసే విదముగా వెసులుబాటు కల్పించ గలరని కోరుకుంటున్నాము. సెలవు దినములలో రీ సర్వే పని చెప్పకుండా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.4 శ్రీయుత సి సి ఎల్ ఏ వారి ఆదేశాల ప్రకారం రీ సర్వే లో ఉన్న విలేజ్ సర్వేయర్లకు పెన్షన్ మినహా ఎటువంటి ఇతర పనులు కేటాయించకుండా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.5 రీ సర్వే లో ఎవరి లాగిన్ వాళ్ళు మాత్రమే చేసే విదముగా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.6 విలేజ్ సర్వేయర్లు పని విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవిన్యూ ఆఫీసరు పని విలేజ్ రెవిన్యూ ఆఫీసరు చేసే విదముగా తగు ఆదేశములు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.7 రీ సర్వే విధులు నిర్వహిస్తున్న గ్రామ సర్వేయర్ లకు బయోమెట్రిక్ అదర్స్ ఆప్షన్ సదుపాయం కల్పించ గలరని కోరుకుంటున్నాము.8 డేటా ప్రాసెసింగ్ సెంటర్



డి పి సి డివిజన్ స్తాయిలో ఏర్పాటుచేయగలరని కోరుకుంటున్నాము.9 రీ సర్వే టీములను గ్రౌండ్ వ్యాలిడేషన్ జీ వి పూర్తి అయ్యేవరకు అవే టీములను కొనసాగించే విధం గా అవకాశం కల్పించగలరని కోరుకుంటున్నాము. 10 రీ సర్వే పూర్తైన ఫిస్ –2 మరియు ఫేస్ –3 గ్రామాలలో పెండింగ్ లో ఉన్న టి ఏ /డి ఎ బిల్లులను విడుదల చేయవలసినదిగా కోరుకుంటున్నాము.

## నేడే మాచర్లలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుల,మరియు కార్యకర్తల సమావేశం: అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు.

## - ముఖ్య అతిథిగా పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త కిలారి రోశయ్య.




జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 6.

ది. 7-3-2025 శుక్రవారం ఉదయం 9:00 గంటలకు మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరుగునని మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు తెలియజేశారు.ఈనెల 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలకు నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, కిలారి రోశయ్య, మరియు రాష్ట్ర నాయకులు, మరియు జిల్లా నాయకులు, పాల్గొనేదరనీ తెలియజేశారు. కనుక ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా, మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు తెలియజేశారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పి సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆమోదంతో మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షుల వివరాలు



దర్శి మార్చి 06 జన సముద్రం : మండల కేంద్రంలో

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి పి సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆమోదంతో మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షుల వివరాలను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఈ రోజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేసారు. ఈ జాబితాలో దర్శి నియోజకవర్గంలోని మండల మరియు పట్టణ అధ్యక్షుల వివరాలు:1. దర్శి టౌన్ – సిరిమల్లె పౌలేష్2. దర్శి రూరల్ – కరిపిరెడ్డి శ్రీరామిరెడ్డి3. ముండ్లమూరు – మారం కోటిరెడ్డి4. తాళ్లూరు – కూకట్ల వీరబ్రహ్మం5. దొనకొండ – రామిరెడ్డి శివారెడ్డి6. కురిచేడు – షేక్ చిన్న మేరావాలి ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కైపు వెంకటకృష్ణా రెడ్డి నూతనంగా నియమింపబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని నాయకులను కోరారు.




## దొనకొండ ఎస్సై ను కలిసిన జిల్లా ఎమ్మార్పీఎస్ కోశాధికారి మేకల మోహన్ మాదిగ.

దొనకొండ మార్చి 06 జన సముద్రం : మండల కేంద్రంలో

దొనకొండ మండల నూతన ఎస్ ఐ టి.త్యాగరాజు ను జిల్లా ఎమ్మార్పీఎస్ కోశాధికారి మేకల యోహాను మాదిగ శాలువా పూలమాలలతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండలంలోని శాంతిభద్రత నెలకొల్పాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు నూనె దేవిడ్సన్ లైఫ్ స్టాక్ దొనకొండ మండల అధ్యక్షులు మణీందర్ దేవ్ దర్శి నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గార్లపాటి రెక్స్ బాబు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఎగ్గొని చిన్నయ్య గుడిమెట్ల బాబు శ్రీరాం లక్ష్మయ్య దర్శి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు టిడిపి మురికిపూడి భూషణం తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతుల సంక్షేమమే సంగం డెయిరీ లక్ష్యం.

జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 6.

పాడి రైతుల సంక్షేమం కోసం సంగం డెయిరీ ఎంతో కృషి చేస్తుందని సంగం డెయిరీ డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలం గన్నవరం గ్రామంలోని సంగం డెయిరీ పాల కేంద్రంలో పాడి రైతులకు పశుగ్రాసం క్రింద ఒకొక్క రైతుకు రూ.7500/–లు చొప్పున ఆరుగురికి మొత్తం రూ 45,000/–ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు శాసనసభ్యులు ధూళ్లిపాళ్ల నరేంద్రకుమార్ పాడి రైతుల అభివృద్ధి కొరకు వలు సంక్షేమ పథకాలను చేపట్టి అమలుపరుస్తున్నారన్నారు. పాడి రైతులకు ప్రతి ఏడాది పశుగ్రాసం విత్తనాలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాల ఉత్పత్తిదారులకు బోనస్, ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సంగం డెయిరీ సొసైటీ అధ్యక్షులు గొలమారి మట్టారెడ్డి,మేనేజర్ఎన్.శివరామకృష్ణ, పశువైద్యాధికారి డాక్టర్ సూర్యరావు, రూట్ సూపర్వైజర్ శివ, గన్నవరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యదర్శి కందుల రామకృష్ణారెడ్డి, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.







## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 6 లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ పద్మావతమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లకు వర్కర్లకు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, స్కిపింగ్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది విజేతలు అయినటువంటి వారికి సిడిపిఓ పద్మావతమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పద్మావతమ్మ మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, సూచించారు, చాలామంది మహిళలు మగవారితో పాటు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని, అలాగే మన అంగన్వాడి సెంటర్లలో కూడా పిల్లలతో పాటు మనం కూడా ఆటల్లో పాల్గొనడం వలన శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందం కూడా ఉంటుందని ఆమె తెలియజేశారు అందరూ ఆటలాడడం అలవర్చుకోవాలని చూచించారు మన దేశ ప్రధాని భేటీ పడవో భేటీ బాచోవో చాలా మంచి కార్యక్రమం పెట్టడం వలన మహిళలకు ఇంకా అన్నిరంగళల్లో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందని తెలియజేశారు మీ అందరి సహకారంతో ఇప్పటికే బాల్య వివాహాలు చాలా వరకు మన ప్రాజెక్టులో నివారించామని అలాగే బాల్యవివాహాలు మీ దృష్టికి వచ్చినట్లయితే కచ్చితంగా హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి సిడిపిఓ పద్మావతమ్మ ని సూపర్వైజర్లు ని ఐసిడిఎస్ ఆఫీస్ స్టాఫ్ కు సీనియర్ అసిస్టెంట్ గణేష్ మెమెంటో తో పాటు శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ తో పాటు సూపర్వైజర్లు దాద్ బి, తులసమ్మ, అరుణమ్మ, లక్ష్మీ, లతా,సుజాత,సోని, హుస్సేనమ్మ మ్మ పద్మజరాణి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# పామాయిల్ తోటలో అగ్నిప్రమాదం

జనసముద్రం న్యూస్ మార్చి6

పోలవరం ప్రతి నిధి జీలుగుమిల్లి మండలం పాకలగూడెం గ్రామంలోనే పామాయిల్ తోటలో గురువారం గడ్డివాము దగ్ధం కావడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా పామాయిల్ తోటలో మంటలు చెలరేగడంతో వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై పి. నవీన్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మంటలను అదుపు చేశారు. అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు.



# కన్నాపురంలో పొగాకు బ్యారెన్లు దగ్ధం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,

మార్చి 06: ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో బుధవారం రాత్రి సమయంలో సంభవించిన అగ్నిప్రమాదంలోనాలుగు బేరన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి, వర్జీనియా పొగాకు క్యూరింగ్ దశలో ఉండగా అగ్ని ప్రమాదం సంభవించినట్లు ఎంపిటిసి షేక్.బాజీ తెలిపారు, రైతు అల్లూరి.రాంబాబుకి చెందిన నాలుగు బేరన్లలో సుమారు పది లక్ష రూపాయలు విలువైన పొగాకు ప్రమాదంలో పూర్తిగా దగ్ధం అయ్యింది అన్నారు, బేరన్లు ఒకదానికొకటి ప్రక్క ప్రక్కనే ఉండటం వలన ప్రమాద తీవ్రత పెరిగింది అన్నారు. అగ్నిమాపక కేంద్రం నుండి వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది అన్నారు. ఈ ప్రమాదంలో మేణ్ని.బాలశ్రీ కు చెందిన 14 క్వింటాళ్లు , మదుకూరి.శైలజ కు చెందిన 14 క్వింటాళ్లు , తమిర్చి.సత్యకిరణ్ కు చెందిన14 క్వింటాళ్లు పొగాకు కాలి పోయింది, పొగాకు తో పాటు క్యూరింగ్ కోసం బ్యారన్లలో అమర్చే కర్రలు , బాదులు , గొట్టాలు, బ్యారన్ పై కప్పు రేకులు తదితర సామాగ్రి పూర్తిగా పాడయ్యాయి ఆస్తి నష్టం విలువ సుమారు మొత్తం పదిహేను లక్షల వరకు ఉండవచ్చని ఎంపిటిసి షేక్.బాజీ అన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపిన బాధనభాయి



జనసముద్రంన్యూస్, మార్చి 6, మాచర్ల.

పట్టభద్రుల ఎమ్మెల్సీ గుంటూరు – కృష్ణా ఉమ్మడి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పల్నాడు జిల్లా నూర్ బాషా టీడీపీ సాధికార కన్వీనర్ బాధనబాయి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసిన రోజే గెలుపు ఖాయమని ఆ రోజే మేము ఊహించాన్నారు. అలాగనే జరిగింది ఎంతో అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, ఐటి శాఖ మంత్రిగా చేసినటువంటి నాయకుడు ఇలాంటి నాయకుడు మన రాష్ట్రానికి అవసరం కాబట్టి చదువుకున్నటువంటి మేధావులు ఆయనకి పట్టం కట్టారన్నారు. నియోజక వర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అందరు కూడా సైనికులుగా పనిచేసి అఖండ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఒకే ఏరియాలో ఒకే రోజున ఐదుగురిని గాయపరిచిన కుక్క.

### స్థానిక మహిళల అప్రమత్తంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ఓ పసిపాప

### సర్వ సాధారణమైన అధికారుల నిర్లక్ష్యం

జన సముద్రం న్యూస్ కృష్ణాజిల్లా మార్చి 6 క్రైమ్ రిపోర్టర్ విజయవాడలో గోల్డ్ వర్క్ చేసే మంగళగిరి రత్నాల చెరువు 22వ వార్డుకు చెందిన వంకల సతీష్ కుమార్తె ఆరు సంవత్సరాల భవాని ఇంట్లో నుంచి బయటికి రాగానే అటువైపుగా వెళ్తున్న కుక్క అకస్మాత్తుగా దాడి చేసి పీక్కుతినే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న ఇద్దరు మహిళలు అప్రమత్తమై కేకలు వేయటంతో పాపని వదిలేసి వెళ్లిపోయిన కుక్కకుక్క దాడిలో గాయపడిన పాపని హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులుఇంక స్థానిక అధికారుల సంగతి చెప్పనే అవసరం లేదు మాటలు కోటలు దాటతాయి చేతలు గుమ్మం కూడా దాటవని మరోసారి రుజువు అయింది,అయినా అధికారులు దేని మీద దృష్టి పెడతారో మనకు తెలియని విషయమేమి కాదులే ఇప్పటికైనా సామాన్యుల ప్రాణాలపై అధికారులు దృష్టి పెట్టాలని కోరుకుంటున్న స్థానికప్రజలుఇప్పటికైనా వీటికి సంబంధించిన అధికారులు కుక్కల దాడిల నుంచి పసిపిల్లలు ప్రాణాలు కాపాడుతారు లేదానిర్లక్ష్యం చేస్తారు వేచి చూడాల్సిందే.





# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.

# అందరూ దయతో ఉండండి

రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.



# విజయ్ సినిమా టైటిల్ అదేనా?

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా సినిమా టైటిల్ ఏమిటన్నది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. 'వీడీ 12' వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. గతంలో విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ కొద్దిరోజుల క్రితం తన సోషల్‌మీడియా ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ ఏమిటన్నది అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'సామ్రాజ్యం' అనే టైటిల్‌ను ఖరారు చేయబోతున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఇదంతా సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారమేనని, టైటిల్ గురించి అతి త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. ఈ సినిమా మే నెలలో ప్రేక్షకుల ముందుకురానుంది.





# ఇది మన ఇంటి కథ

సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ '3బీహెచ్‌కే'. శ్రీగణేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. అరుణ్‌విశ్వ నిర్మాత. గురువారం ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది మన ఇంటి కథ. ఈ ఇంట్లోనే చిన్న చిన్నగా చాలా కథలున్నాయి. ఇది మాసాల డబ్బా కాదు. అమ్మగారి చిన్న బ్యాంక్. ఇది నాన్నగారి సెంటిమెంట్ బీరువా' అంటూ సిద్ధార్థ్ వాయిస్‌ఓవర్‌తో మొదలైన టీజర్ ఇంట్రెస్టింగ్‌గా సాగింది. శరత్‌కుమార్, దేవయాని, యోగిబాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అమృత్ రామ్‌నాథ్, సంభాషణలు: రాకేందుమౌళి, రచన–దర్శకత్వం: శ్రీగణేష్.

# బలగం వేణు.. ఎల్లమ్మకు సర్వం సిద్ధం

బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.